www.manachourasta.com

# మన చౌరాస్తా

The Complete News way

సంపుటి : 01 | సంచిక : 02 (కాంప్లిమెంటరీ కాపీ) | మంగళవారం | 02.04.2024



● జంపింగ్ జపాంగ్



# వలసలకే సీటు

## బీజేపీ నుంచి అరూరి రమేశ్.. కాంగ్రెస్ తరఫున కడియం కావ్య పోటీ

వరంగల్ రాజకీయాల్లో వలసలకే పట్టం కడుతున్నారు. పార్టీలు ఏవైనా మారిన వాళ్లకు టికెట్లు ఇస్తున్నారు. అంత ముందు ప్రకటించిన బీజేపీ కావచ్చు.. నిన్న ప్రకటించిన కాంగ్రెస్ ఈ రెండు పార్టీలు ఇతర పార్టీల నుంచి వచ్చిన వారికి టికెట్లు కేటాయించడం విడ్డూరం. టీఆర్ఎస్ పార్టీ నుంచి బీజేపీలోకి చేరిన ఆరూరి రమేశ్‌కు వెంటనే ఎంపీ టికెట్ కేటాయించారు. టీఆర్ఎస్ పార్టీలో కడియం కావ్యకు టికెట్ ఇచ్చిన అక్కడ గెలవలేం అని అప్పటికప్పుడు చివరి నిమిషంలో కడియం ఫ్యామిలీ పార్టీ మారింది. ఇలా చేరారో లేదో వెంటనే కడియం కావ్యకు కాంగ్రెస్ అభ్యర్థిగా డిక్లేర్ చేసింది అధిష్టనం. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కార్యకర్తలను కాపాడుకున్న లీడర్లను పక్కనపెట్టి స్థానిక నేతలు బగ్గుమంటున్నారు.

*- మన చౌరాస్తా ప్రతినిధి, జనగామ*

### 'కారు' పార్టీకి అభ్యర్థి కరువు

బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదల నాటి నుంచి ఇబ్బందులు తప్పడం లేదు. పార్టీలో టికెట్ ఆశించిన వారు బంగపడి పక్క పార్టీల్లోకి వెళ్లిపోయారు. సిట్టింగ్ ఎంపీలు, ఎమ్మెల్యేలు పార్టీ మారుతుంటే అధిష్ఠానం ఏం చేయాలో తెలియక తర్జన భర్జన పడుతోంది. ఇక ఉమ్మడి వరంగల్ జిల్లాలో పార్టీ రోజు రోజుకూ చతికల పడుతోంది. అసెంబ్లీ ఎన్నికల్లో జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ మినహా అన్ని చోట్లు కాంగ్రెస్ అభ్యర్థులే గెలిచారు. అయితే ఇందులో స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తన కూతురు కావ్యకు వరంగల్ ఎంపీ టికెట్ దక్కించుకున్నా.. చివరి నిషమంలో వద్దనుకుని కాంగ్రెస్‌లో వెళ్లిపోయారు. దీంతో బీఆర్ఎస్ మళ్లీ అభ్యర్థి కోసం సెర్చింగ్ ప్రారంభించింది. ఒక పార్టీ బయటకు వెళ్లిన స్టేషన్‌ఘన్‌పూర్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను మళ్లీ పార్టీలో తీసుకుని టికెట్ ఇవ్వాలని చూస్తున్నారని ప్రచారం జరుగుతోంది. ఇదిలా ఉంటే తాజాగా మాజీ ఎమ్మెల్యే, కళాకారుడు రసమయి బాలకిషన్ తాను వరంగల్ నుంచి బరిలో ఉంటానని, శ్రీహరికి తగిన గుణపాఠం చెబుతామని సోమవారం ప్రకటించారు. మొత్తానికి మరో రెండు రోజుల్లో వరంగల్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఎవరు అనేది తేలనుంది.



## కడియం.. దుర్మార్గుడు

- ఘనపురానికి వస్తే ప్రజలు చెప్పుతో కొడతామంటున్నరు
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

2



## ధాన్యానికి మద్దతు ధర చెల్లించాలి

- జనగామ కలెక్టర్ రిజ్వాన్ బాషా

3



## నేను ప్రజాశాంతి పార్టీలోనే ఉన్నా..

- సినీనటు బాబూమోహన్ వెల్లడి

General News

# కడియం దుర్మార్గుడు

- ఘనపురానికి వస్తే ప్రజలు చెప్పుతో కొడతామంటున్నారు..
- సిగ్గు, శరం ఉంటే ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేయాలి
- మూడు నెలల క్రితమే కాంగ్రెస్‌లోకి వెళ్లే కుట్ర
- జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి



**హన్మకొండ, (మన చౌరాస్తా):** స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కడియం శ్రీహరిపై జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి ఫైర్ అయ్యారు. కడియం మోసగాడు, దుర్గార్ముడు, అహంకారి అని తీవ్ర విమర్శలు చేశారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో సోమవారం హన్మకొండలోని కేవిల్ ఎన్ కన్వెన్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో పల్లా హాజరై మాట్లాడారు. 2004 నుంచి మొదలు ఇప్పటి వరకు స్టేషన్ ఘనపురం నియోజకర్గ శ్రేణులు బీఆర్ ఎస్ ను సిద్ది పేట నియోజకవర్గానికి ధీటుగా అన్ని ఎన్నికల్లో గెలిపించారన్నారు. కడియం శ్రీహరి కాంగ్రెస్ లో చేరేందుకు మూడు నెలల నుంచే కుట్ర జరిగిందన్నారు. అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్నప్పడే సీఎం రేవంత్ కడియం శ్రీహరి ఒక్కడినే తీసుకుని అసెంబ్లీ లోపలికి వెళ్లాడని, ఆ తరువాత అసెంబ్లీ లాబీలో కలిసినప్పుడు..' సీఎం రేవంత్ రెడ్డి నన్ను కాంగ్రెస్ లోకి రమ్మంటున్నాడు. నా బిడ్డ కావ్యకు ఎంపీ టికెట్ ఇస్తానని చెప్పాడు.. కానీ నేను రానని చెప్పిన 'అని కడియం సిగ్గు లేకుంగా చెప్పాడన్నారు. బిడ్డ కావ్యకు ఎంపీ టికెట్ ఇప్పించేందుకు అందరినీ మోసం చేశాడన్నారు. సిట్టింగ్ ఎంపీ పసునూరి దయాకర్, వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్ ను కించపర్చి వాళ్లకు కడియం టికెట్ రాకుండా చేస్తే వాళ్లు వేరే పార్టీలకు పోయారన్నారు. ఇక తాటికొండ రాజయ్యపై దుష్ప్రచారం చేసి ఆయన పార్టీ నుంచి వెళ్లేలా కుట్రలకు తెరలేపాడన్నారు. ఇక కావ్య అభ్యర్థిత్వానికి వ్యతిరేకంగా ఉద్యమకారులు పోరాడితే వాళ్లు చాలా చిన్న పిల్లలని, ఈ కులం, ఆ కులం అని తప్పుదోవ పట్టించి వాళ్లను చెల్లాచెదురు చేశాడన్నారు.

### గులాబీ జెండా పట్టిండు కాబట్టే..

కడియం శ్రీహరిని స్టేషన్ ఘన్పూర్ ప్రజలు 2004, 2009లో ఓడించారని పల్లా గుర్తు చేశారు. అయితే 2004లో, 2012లో ఆనాటి రాజయ్య రాజీనామా చేసినా నియోజకవర్గ ప్రజలు గులాబీ జెండాకు పట్టం కట్టారన్నారు. అయితే మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా టికెట్ దక్కించు కోవాలన్న కుట్రతో మొదటి నుంచి డాక్టర్ రాజయ్య పై కుట్రలకు తెరలేపాడని, దుష్ప్రచారం చేస్తే అధిష్టానం ఆయనను పక్కన బెట్టి కడియంకు టికెట్ ఇచ్చారని అన్నారు. కేసీఆర్ చెప్పారని, గులాబీ జెండా వేసుకున్నాడని కడియం గెలుపు కోసం కష్టపడి పని చేశామని, ఓట్లువేసి గెలిపించి అసెంబ్లీకి పంపామని గుర్తు చేశారు.

### స్టేషన్‌ఘన్‌పూర్‌కు అండగా ఉంటా..

తనది స్టేషన్ ఘన్ పూర్ నియోజకవర్గమని, నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటానని పల్లా స్పష్టం చేశారు. తాను ప్రస్తుతం జనగామలోనే నివాసముంటున్నానని, ఏ పని ఉన్నా తన దగ్గరకు రావాలని సూచించారు. పార్టీని వీడి పోయినోళ్లంతా ద్రోహం చేశారని, మనమంతా చాలెంజ్ గా తీసుకుని ఘనపురంలో కారు గుర్తుకు భారీ మెజారీ తీసుకువద్దామని పిలుపునిచ్చారు. మూడు, నాలుగు రోజులుగా కడియం శ్రీహరి కార్యకర్తలను, నాయకులను బెదిరిస్తున్నాడని, పదవులు ఇప్పిస్తానని మాయ మాటలు చెబుతున్నాడని ఆరోపించారు. ఆయన మళ్ల వచ్చేది లేదు.. పదవులు ఇచ్చేది లేదని స్పష్టం చేశారు. ఎన్నికల్లో దోస్తానా గీస్తానా బంద్ చేయాలి. అరూరి, పసునూరి, కడియం ఇలా ఎవరినీ వదిలిపెట్టేది లేదని, గులాబీ జెండా పట్టుకుని వచ్చేవాళ్లు, జై కేసీఆర్, జై బీఆర్ఎస్ అన్నోడే మన నాయకుడని, వారినే గెలిపిద్దామని పిలుపునిచ్చారు.

### వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ కడియం..

కడియం శ్రీహరి వెన్నుపోటుకు బ్రాండ్ అంబాసిడర్ అని పల్లా ఫైర్ విమర్శించారు. ఆనాడు ఎన్టీఆర్ కు, చంద్రబాబుకు , ఇప్పుడు కేసీఆర్ కు వెన్నుపోటు పొడిచాడని, అనేక మంది నాయకులను హింస పెట్టాడన్నారు. కడియం దేవునూరులో భూమి ఎలా కొన్నాడో, హన్మకొండలో పెద్ద ఇల్లు ఎలా కట్టాడో, ఎక్కడెక్కడ భూములు, కాంట్రాక్టులు ఉన్నాయో స్టేషన్ ఘన్ పూర్ నియోజవర్గ ప్రజలందరికీ తెలుసన్నారు. లేని లింగంపల్లి రిజర్వాయర్ ను సృష్టించి, కాంట్రాక్టర్ ఇచ్చిన డబ్బుతో హన్మకొండలో పెద్ద ఇల్లు కట్టాడని ఆరోపించారు. కడియం ఎక్కడ పనిచేస్తున్నాడో, ఎవరికోసం పనిచేస్తున్నాడో అందరికీ తెలుసన్ని, ఆయన ఘనపురానికి వస్తే నోట్లో ఉమ్మేస్తామంటున్నారని, చెప్పుతో కొడతామంటునన్నారని అన్నారు. ఆయన బిడ్డ ఎక్కడ పోటీ చేసినా ఓడగొట్టడం ఖాయమని, కనీసం డిపాజిట్ రాకుండా చేస్తామని పల్లా రాజేశ్వర్ రెడ్డి హెచ్చరించారు.

## కేసీఆర్ బిడ్డను నిలబెడితే
# మన పార్టీ ధర్డ్ ప్లేస్

- నోరు జారిన మాజీ మంత్రి ఎర్రబెల్లి
- తేరుకుని కడియం బిడ్డ.. అంటూ మార్పు..

**హనుమకొండ, ( మన చౌరస్తా ):** 'ఈ పార్లమెంట్ టికెట్ కేసీఆర్ కూతురుకు ఇస్తే మన పార్టీ ధర్డ్ ప్లేస్‌లో ఉంటుంది..' అంటూ మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సంచన వ్యాఖ్యలు చేశారు. ఆ మాట అన్న కొద్ది సేపటికే నాలుక కర్చుకుని 'కడియం శ్రీహరి బిడ్డ కావ్య..' సర్ధి చెప్పారు. సోమవారం హసన్ పర్తి కేవిల్ ఎన్ గార్డెన్స్ లో పార్లమెంట్ సన్నాహక సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలంతా పాల్గొన్నారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి వంతు రాగానే ఆయన ప్రసంగించారు. ఎర్రబెల్లి మాట్లాడుతున్న క్రమంలో పార్లమెంట్ టికెట్ కేసీఆర్ కూతురుకు ఇస్తే మన పార్టీ ధర్డ్ ప్లేస్ లో ఉంటుందని, తాను ముందే చెప్పినట్లు ప్రసగించారు. అయితే అక్కడున్న సభికులంతా గొల్లుమనే సరికి తేరుకునని ఆ మాటలను సరి చేసుకుంటున్నట్లు వెల్లడించారు.

## మిస్ టీన్‌గా బెజ్జంకి యువతి

**(సిద్దిపేట, మన చౌరాస్తా):** సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండలం తోటపల్లికి చెందిన ప్రమోద్‌రావు, సరిత దంపతుల కుమార్తె సుహానీరావు మిస్ టీన్ గెలాక్సీ పేజెంట్ యూకే టైటిల్ కైవసం చేసుకుంది. యూకేలోని వారింగ్‌టన్ పార్ హాల్‌లో యునైటెడ్ కింగ్‌డమ్ నలు మూలల నుంచి 25 మంది యువతులతో కలిసి పోటీపడి అన్ని విభాగాల్లో ప్రతిభ కనబర్చి దక్షిణాసియా మొదటి విజేతగా నిలిచింది. వచ్చే ఆగస్టులో యూఎస్ఏ లో జరిగే పోటీల్లో యూకే తరఫున ప్రాతినిధ్యం వహించనున్నది.




## కేసీఆర్ పొలంబాటను
# రైతులు నమ్మరు

**జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి**



**జనగామ, ( మన చౌరాస్తా ) :** గత తొమ్మిదినరేళ్లలో రైతులను ఏనాడూ పట్టించుకోని మాజీ సీఎం కేసీఆర్ .. ఇప్పుడు రైతుల కోసం పొలంబాట పట్టడం విడ్డూరంగా ఉందని, ఆయన ఎన్ని పర్యటనలు చేసినా రైతులు నమ్మబోరని జనగామ డీసీసీ అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి అన్నారు. గురువారం ఆయన మీడియాకు ప్రకటన విడుదల చేశారు. 14 నెలలు దేశ రాజధానిలో రైతులు పోరాటం చేస్తుంటే ఎందుకు అసెంబ్లీ తీర్మానం చేసి ఆనాడు రైతులకు మద్దతుగా నిలవలేదని ప్రశ్నించారు. నల్ల చట్టాలతో రైతుల వెన్నుముకను విరిచి కార్పొరేటర్ సంస్థల చేతిలో పెట్టాలని చూసిన బీజేపీని విమర్శించకుండా మౌనంగా ఉన్నారన్నారు. రైతు, ప్రజా పక్షపాతిగా పనిచేస్తున్న ప్రజా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలనను విమర్శించే స్థాయి కేసీఆర్‌కు లేదన్నారు. వరి వేస్తే రైతులకు ఉరి అని గతంలో అనలేదా అని ప్రశ్నించారు. కాంగ్రెస్ వంద రోజుల పరిపాలనలో ప్రజా సంక్షేమానికి పెద్ద పీట వేసి, అనునిత్యం రైతుల కోసం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు.



# సమయపాలన విజయానికి సంకేతం

**జనగామ, (మన చౌరాస్తా) :** సమయపాలన పాటించే వారికి వారు ఏ రంగంలో ఉన్నా విజయం సాధిస్తారని లయన్స్ ఇంటర్నేషనల్ డైరెక్టర్ డాక్టర్ ఘట్టమనేని బాబురావు అన్నారు. ఆదివారం ఏ ఆర్ ఆర్ గార్డెన్స్ ఆవరణలో జరిగిన లయన్స్ జిల్లా 320ఎఫ్ 8వ జిల్లా మహాసభ "వేడుక" లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. జిల్లా గవర్నర్ లయన్ ఎన్. వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ఈ వేడుకలో ఘట్టమనేని మాట్లాడుతూ సమయపాలన పాటించడం ప్రగతికి సంకేతం అని పునరుద్ఘాటించారు. ఆయన ఇప్పటివరకు కొన్ని వేల సమావేశాలు, కార్యక్రమాలలో పాల్గొన్నారు అయితే ఏ ఒక్క కార్యక్రమానికి ఇప్పటివరకు ఆలస్యంగా వెళ్లలేదని, నా సమయపాలన క్రమశిక్షణ విధానం నా ప్రగతికి సోపానమని అన్నారు. ఈ సందర్భంగా ఆయన అంతర్జాతీయ విశేషాలు తెలియజేస్తూ లయన్ నాయకుడు మిషన్ 1.5 మెంబర్షిప్ గ్రోత్ లో భాగస్వామి కావాలని కోరారు. అలాగే ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ ప్రకృతి బీభత్సాలు సంభవించినా తక్షణము స్పందించి సహాయం చేసే సంస్థ లయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ నిధికి విరాళాలు ఇవ్వడంలో ప్రతి ఒక్కరూ ఉత్సాహంగా ముందుకు రావాలని కోరారు. దాతల అభిప్రాయం మేరకు ఖర్చు చేసే వెసులుబాటు మన సంస్థలో ఉన్నట్టుగా ఆయన తెలిపారు. రానున్న కాలంలోనూ ఈ జిల్లా అన్నింటా ప్రగతి పదములో ఉండ గలదని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా గవర్నర్ వెంకటేశ్వర రావు జిల్లా పక్షాన పది లక్షల రూపాయల చెక్కును ఇంటర్నేషనల్ డైరెక్టర్ ద్వారా సభలో పాల్గొన్న ఎల్ఐసీఐఎఫ్ ఏరియా లీడర్ లయన్ ఎస్. నరేందర్ రెడ్డికి అందజేశారు. జిల్లా గవర్నర్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో గత తొమ్మిది మసాల కాలంలో జిల్లాలోని క్లబ్ లు సేవా కార్యక్రమాలు సుమారు 6 కోట్ల రూపాయలు విలువైన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. ప్రత్యేకించి బాడీ ఫ్రీజర్లు, సిమెంట్ బెంచ్ లు స్కూల్ పిల్లల బ్యాగులు, లాంగ్ నోట్ బుక్కులు వితరణ చేయడంలో అత్యధిక క్లబ్బులు ఉత్సాహంగా పాల్గొన్నాయని తెలిపారు.

Local News

# మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేయాలి

■ కలెక్టర్ రిజ్వాన్ బాషా

**జనగామ, (మన చౌరాస్తా) :** కనీస మద్దతు ధరపై రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పింకేశ్ కుమార్ తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ వరి ధాన్యం, కొనుగోలు కమిటీ, సిబ్బందికి శిక్షణ కార్యక్రమం, అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కనీస మద్దతు ధరపై (ఏ గ్రేడ్ రూ.2,203, కామన్ గ్రేడ్ రూ.2,183) రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా టోకెన్ పద్ధతి ద్వారా సేకరించాలన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు ధాన్యం తేమ శాతం 17 ఉండేలా చూసుకోవాలన్నారు. వేయింగ్ మెషీన్ లు, ప్యాడీ క్లీనర్లు, గన్నీ బ్యాగులను సరిచూసుకోవాలని, వాటిని సరైన విధంగా నిర్వహించాలని సూచించారు. అదే విధంగా వేసవి దృష్ట్యా రైతులకు, నిర్వాహకులకు, సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది లేకుండా తాగునీరు, నీడ, షెడ్లు, టెంట్లు, కుర్చీలు తదితర మౌలిక సదుపాయాలను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్ఓ రోజా రాణి, డీఏవో వినోద్ కుమార్, డీఆర్డీఓ మొగులప్ప, డీఎంఓ నరేందర్ రెడ్డి, డీఎం సీఎస్ ప్రసాద్, డీఆర్డీఏ శ్రీనివాస్, డీపీఎం రాజేందర్ ప్రసాద్, లారీ కాంట్రాక్టర్స్, మిల్లర్లు, కొనుగోలు కేంద్రాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## 'బమ్మెర' పనుల పరిశీలన

జిల్లాలోని పాలకుర్తి మండలంలోని బమ్మెర పోతన పనులను జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. మిగిలిన పనుల నిమిత్తం బడ్జెట్ కు సంబంధించి అవసరమైన మేరకు నిధుల మంజూరుకి ప్రాతిపాదనలు పంపాలని సూచించారు. అనంతరం అడిషనల్ కలెక్టర్ రోహిత్ సింగ్ తో కలిసి తహసీల్దార్ కార్యాలయంలోని ఎన్నికల శిక్షణ కేంద్రాన్ని సందర్శించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘన్‌పూర్ ఆర్డీవో వెంకన్న, తహసీల్దార్ వెంకటేశం, డీఈఈ జీవన్, ఈఈ హుస్సేన్, తదితరులు పాల్గొన్నారు.



## ఫీజు రీయింబర్స్ మెంట్ విడుదల చేయాలి

**(జనగామ, మన చౌరాస్తా) :** రాష్ట్రంలో మూడేళ్లుగా పెండింగ్ లో ఉన్న రూ.7 వేల 800 కోట్ల ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎల్.మూర్తి అన్నారు. సోమవారం జనగామలో జరిగిన జిల్లా 3వ మహాసభలో ఆయన మాట్లాడారు. డిగ్రీ, పీజీ కాలేజీలకు రూ.750 కోట్లు చెల్లిస్తామని టోకెన్లు ఇచ్చినా ఇంకా డబ్బులెందుకు ఇవ్వలేదని ప్రశ్నించారు. వసతి గృహాలకు కేటాయించిన మెస్ బిల్లుల బడ్జెట్‌ను కూడా ఈ కుబేర్ నుంచి విడుదల చేయలేదన్నారు. రాష్ట్రంలోని వసతి గృహాలకు బడ్జెట్ రాక, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్, స్కాలర్‌షిప్ రాక పరిస్థితి దుర్భరంగా మారిందన్నారు. విద్యారంగంలో అనేక మార్పులు తీసుకొస్తామని, ఫీజు రీయంబర్స్ మెంట్ నిధులను సక్రమంగా చెల్లించడంతోపాటు మరింత మెరుగ్గా అమలు చేస్తామని ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపర్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వందరోజులైనా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ అంశంపై తక్షణమే జోక్యం చేసుకోవాలని, నిధుల విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సందీప్, ధర్మ భిక్షం, జిల్లా నాయకులు యాకన్న, అర్జున్, సుమ, లవ కుమార్, రమేష్, నాగరాజు, వినయ్ తదితరులు పాల్గొన్నారు



## పీవోలు, ఏపీవో నిబద్ధతతో పనిచేయాలి

■ అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్

**జనగామ, (మన చౌరాస్తా):** జిల్లాలోని ఏబీవీ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల శిక్షణ కేంద్రాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పింకేశ్ కుమార్ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. లోక్ సభ ఎన్నికల్లో పీఓలు, ఏపీఓల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. ఎన్నికల నిర్వహణపై మొదటి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ శిక్షణలో భాగంగా అందరూ శ్రద్ధగా నేర్చుకోవాలని అన్నారు. అలాగే ఎన్నికల నిర్వహణపై జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఈ శిక్షణకు నియోజకవర్గం నుంచి (280) మంది పీవోలు, ఏపీవోలు హాజరయ్యారు. ఈ మేరకు ఎన్నికల సిబ్బందికి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ జనగామ కొమురయ్య, పీవోలు, ఏపీవోలు, తదితరులు పాల్గొన్నారు.

## సీపీఎం అభ్యర్థిని గెలిపించండి

■ జిల్లా కార్యదర్శి కనకారెడ్డి

**జనగామ, (మన చౌరాస్తా):** పార్లమెంట్ ఎన్నికల్లో భువనగిరి బరిలో సీపీఎం ఉందని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి తెలిపారు. సోమవారం జోగు ప్రకాష్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశంలో మోడీ, బీజేపీల అంతిమ లక్ష్యం అంబేడ్కర్ రాసిన రాజ్యాంగాన్ని ధ్వంసం చేయడమేనని ఆరోపించారు. బీజేపీ న్యాయాన్ని, సమానత్వాన్ని, పౌరహక్కులను, ప్రజాస్వామ్యాన్ని ద్వేషిస్తుందని తెలిపారు. సమాజాన్ని విభజించడం, భావప్రకటనా స్వేచ్ఛను పరిమితం చేయడం, స్వతంత్ర సంస్థలను అణచివేయడం ద్వారా గొప్ప ప్రజాస్వామ్య వ్యవస్థను సంకుచిత నియంతృత్వంగా మార్చాలని ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. ప్రతిపక్షాన్ని నిర్మూలించాలని కుట్ర పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో ప్రధాన స్రవంతి మీడియా ఇప్పటికే ప్రభుత్వ అనుకూల కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి వెళ్లిపోయింది. అది సర్కారు వాణిగా మారిపోయిందన్నారు. ఇక దేశంలో మతస్వేచ్ఛకు కూడా విఘాతం కలుగుతోందన్నారు. మైనారిటీల ప్రజాస్వామిక హక్కులకు భంగం కలిగించేందుకు, సమాజంలోని బలహీనవర్గాలపై దాడి చేసేందుకు పాలకులు తమకు పూర్తి అధికారం కట్టబెట్టారని జబ్బలు చరుచుకుంటున్నారని విమర్శించారు. బీజేపీ ప్రజాస్వామ్య వ్యవస్థకు చెందిన మూలస్తంభాలను, ఈడీ,



సీబీఐ, ఐటీ, ఈసీ వంటి రాజ్యాంగ సంస్థలను ప్రభుత్వం తన చెప్పుచేతల్లో ఉంచుకుందన్నారు. ప్రభుత్వంలో సైతం కేవలం ఒకే ఒకవ్యక్తి హవా నడుస్తోందని, న్యాయవ్యవస్థను వివిధ స్థాయిల్లో వేర్వేరు యంత్రాంగాలు బలహీనపరుస్తున్నాయని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రజా సమస్యలే తమ అజెండాగా పనిచేసే సీపీఎం అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఇర్రి అహలియా, రాపర్తి రాజు, సాంబరాజు యాదగిరి, జిల్లా కమిటీ సభ్యులు చెంచు విజయేందర్, ఎండి అజారుద్దీన్ , పట్టణ కమిటీ సభ్యులు బాల్న వెంకట మల్లయ్య, మంగ వీరయ్య, పందిళ్ల కళ్యాణి, చీర రజిత, మల్లేష్ , బొట్ల నాగరాజ్, మేడ ఆనందం , భూనాద్రి వెంకటేష్, జయ, వెంకటేష్, శాంత, బండ రమాదేవి, సుధాకర్, పశులాది ఎల్లమ్మ, బిట్ల లక్ష్మి, తాండ్ర సునీత, బూడిది సంపత్, పసిలాది నరేష్, కోయల్ కార్ శివ పాల్గొన్నారు.

## నేను ప్రజాశాంతి పార్టీలోనే ఉన్నా

■ రాష్ట్ర అధ్యక్షుడు బాబుమోహన్

**వరంగల్, (మన చౌరాస్తా) :** తాను ప్రజాశాంతి పార్టీలోనే ఉన్నానని, ప్రజాశాంతి పార్టీ నుంచే వరంగల్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేస్తానని సినీ నటుడు, ప్రజాశాంతి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు, వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి బాబుమోహన్ స్పష్టం చేశారు. సోమవారం మధ్యాహ్నం వరంగల్ ములుగు రోడ్డులోని కాన్ఫరెన్స్ హాలులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బాబుమోహన్ మాట్లాడుతూ నేను పార్టీలో చేరిన రోజే ప్రజాశాంతి పార్టీ జాతీయ అధ్యక్షులు కే.ఏ.పాల్ నన్ను ఎంపీ అభ్యర్థిగా ఎంపిక చేశారని బాబు మోహన్ వెల్లడించారు. తెలంగాణ రాష్ట్ర ప్రజాశాంతి పార్టీ అధ్యక్షులుగా కూడా తాను కొనసాగుతున్నానని ఆయన తెలిపారు. నేను పుట్టింది పెరిగింది నా బాల్యమంతా వరంగల్ లోనేనని, వరంగల్ తో నాకు ప్రత్యేక అనుబంధం ఉందన్నారు. తనకు ఫేర్ బాబుమోహన్ అనే పేరు ఉందని, పార్టీ మారుతున్నాననే వదంతులు పుట్టిస్తూ చీప్ పాలిట్రిక్స్ చేయొద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. బిజెపిలో మోసపోయినందువల్లే స్వచ్ఛమైన ప్రజాశాంతి పార్టీలో చేరానని తెలిపారు. తాను గెలిచినా ఓడినా ప్రజాసేవలోనే ఉంటానని, వరంగల్ ప్రజలకు సేవలు అందించేందుకు మీ ముందుకు వస్తున్న తనను ఆశీర్వదించాలని బాబుమోహన్ ప్రజలను కోరారు.

# మరో ముందడుగు..

# చౌరాస్తా.. ఇక..

www.manachourasta.com



# మన చౌరాస్తా

The Complete News way




పాఠక, వీక్షక దేవుళ్లకు నమస్తే..! మూడేళ్ల కింద చిన్న బ్లాగ్‌తో ప్రారంభమైన నా 'చౌరాస్తా' ప్రస్థానం.. అంచెలంచెలుగా విస్తరించి.. వెబ్ సైట్‌గా మారింది. తర్వాత ఈ - పేపర్‌గా ప్రారంభమై.. నాటి నుంచి నేటి వరకు డిజిటల్ మీడియా రంగంలో దూసుకెళ్తోంది. తాజాగా మరో మైలురాయిని దాటుకుంటూ **RNI** పర్మిషన్‌తో ఇక 'మన చౌరాస్తా'గా మారి మరింత విస్తరించబోతోంది. ఇంతకాలం ఆదరించినట్టుగానే ఇక ముందు కూడా మీరు **'మన చౌరాస్తా'** పేపర్‌ను అక్కున చేర్చుకుంటారని ఆశిస్తూ... **- మీ.. ఉప్పలంచి నరేందర్**

www.manachourasta.com
మన చౌరస్తా
The Complete News way